నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
సోమవారం, డిసెంబరు 09 2024
పేజీలు 8
గుంటూరు పల్నాడు

# బ్రాహ్మణపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

- నలుగురు దుర్మరణం
- నలుగురికి తీవ్ర గాయాలు
- డ్రైవర్ నిద్రమత్తే ప్రమాదానికి కారణమా?
- హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్పీ

**పిడుగురాళ్ల మండలం బ్రాహ్మణపల్లి వద్దవద్ద ఆదివారం తెల్లవారుజామున.ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలిసిన వెంటనే పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు స్వయంగా వెళ్లి పరిశీలించి, స్థానిక పోలీసులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.**



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్**

సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి.పిడుగురాళ్ల మండలం బ్రాహ్మణపల్లి లోని గీతిక స్కూల్ వద్ద కారుఅతి వేగంతో చెట్టును కారు ఢీ కొట్టింది. ఈ సంఘటనలో కారులో ప్రయాణిస్తున్న నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు.మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి..ఈ విషయం తెలుసుకున్న పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు హుటాహుటిన ప్రమాదం జరిగిన స్థలానికి వెళ్లి ప్రమాదం జరిగిన

## రావిపాడులో అమలోద్భవి మాత ఉత్సవాలు

- ఇక్కడే చదువుకున్నాను
- ప్రజాసేవ చేయాలని రాజకీయాల్లోకి వచ్చారు

పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో పల్నాడు లోని రావిపాడులో అమలోద్భవి మాత ఉత్సవాలు జరుగుతున్న సందర్భంగా గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖల కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగాపెమ్మసాని మాట్లాడుతూఇది నేను ఆడుకున్న నేల...చదువుకున్న పాఠశాల...అక్షరం దిద్దింది ఇక్కడే పుస్తకం పట్టింది ఇక్కడే... అమ్మను ఎలాగైతే మర్చిపోలేమో..నాకు చదువు నేర్పిన అమ్మలను కూడా ఎప్పటికీ మర్చిపోలేను. ఒక పిల్లవాడు ఎదిగే క్రమంలో కొన్ని కొన్ని సంఘటనలు ఎదురవుతాయి..ఆ సంఘటనలు ఎప్పటికీ గుర్తుండిపోయేలా చేస్తాయి. అమెరికాలో ఇంత పెద్ద బిజినెస్ సామ్రాజ్యాన్ని స్థాపించినా, డాక్టర్ గా సేవ చేస్తున్నా, రాజకీయ రంగంలో ప్రజాసేవ చేస్తున్నా.. నా ఉపాధ్యాయులు నాకు నేర్పిన క్రమశిక్షణ, విలువలే అందుకు



మూల కారణాలని నమ్ముతున్నాను. చిన్నప్పుడు ఎంత పద్ధతిగా పెరిగితే ఎదిగాక సమాజానికి అంత విలువ ఇస్తాం అనేది నేర్చుకున్నాను.చదువుల కోసం వారి కుటుంబాలను వదిలి మరీ మా టీచర్లు చెప్పిన పాఠాలు నాకు ఇప్పటికీ గుర్తున్నాయి.2014లో ఈ ప్రాంతం నుంచి పోటీ చేయాలనుకున్నాను. బ్రహ్మ రాతో ఏమో గాని.. 2024లో గుంటూరు నుంచి పోటీ

**ప్రతీ ఇంట్లో ఓ పారిశ్రామికవేత్తను తయారు చేయటమే**

## ప్రభుత్వ లక్ష్యం

- యువతకు వెన్ను దన్నుగా ఎంఎస్ఎంఈ డీసీ
- ఎస్సి, ఎస్టీ, మహిళలకు లకు అదనపు ప్రోత్సాహకాలు
- ఏపి ఎంఎస్ ఎంఈ డీసి చైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్ వెల్లడి



## లాలాపేట పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు తనిఖీ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరు ఈస్ట్ సబ్ డివిజన్ లాలాపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని నల్లచెరువు ప్రాంతంలో ఆదివారం ఉదయం పోలీసులు కర్డెన్ సెర్చ్ నిర్వహించారు. ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాన్ని సీజ్ చేశారు. సీజ్ చేసిన వాహనాలను పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌కు తరలించారు.

**• 9 మందిపై కేసులు నమోదు**

మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై శనివారం రాత్రి ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేశారు. బస్టాండ్ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి మద్యం సేవించి వాహనాలు నడిపే 9 మంది వాహనదారులపై కేసులు నమోదు చేసినట్టు తూర్పు విభాగపు ట్రాఫిక్ సీఐ అశోక్ కుమార్ తెలిపారు.

## కార్యకర్త మృతికి సంతాపం



పెదకాకాని,మేజర్ న్యూస్ :- టిడిపి పార్టీ కార్యకర్త కోలటపు చిన్న వెంకటస్వామి మృతికి పెదకాకాని టిడిపి పార్టీ నాయకులు సంతాపం తెలిపారు. ఆదివారం పెదకాకాని బూధరగిరి కాలనీలో చిన్న వెంకటస్వామి అకాల మరణానికి టిడిపి పార్టీ తరపున నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఆదేశాల మేరకు మృతుని కుటుంబానికి మట్టి ఖర్చులు క్రింద రూ. 5 వేలు అందజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు లింగంగుంట సాల్మన్ రాజు ( బుజ్జి), కోలటపు మాణిక్యరావు, కొర్రపాటి సురేష్, బెజ్జం గోపాలకృష్ణ,గుంటూరు సరిత, సరస్వతి, కోలటం దేవిడ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలపై చిన్నారులపై జరుగుతున్న దాడులు అరికట్టాలి ఐద్వా



గుంటూరు మేజర్ న్యూస్ : ఐద్వా ఆధ్వర్యంలో నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకు జరుగుతున్న హింస వ్యతిరేక వారోత్సవాలలో భాగంగా స్థానిక వెంకటాద్రి పేటలో సమావేశం జరిగినది. ఈ సమావేశానికి సిఐటియు నగర అధ్యక్షురాలు టి.రాధ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఇంటా బయట అనేక రకాలుగా హింసకు గురి అవుతున్నారని, వారికి ఎన్ని చట్టాలు తెచ్చిన రక్షణ కరువైందని అన్నారు. ఐద్వా నగర కార్యదర్శి ఏ కళ్యాణి మాట్లాడుతూ గత ఏడాది భాగస్వాములు లేదా బంధువుల చేతుల్లో రోజుకు సగటున 140 మంది మహిళలు హత్య గావించబడుతున్నారని ఐక్యరాజ్యసమితి నివేదిక వెల్లడించిందన్నారు. ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన మద్యం పాలసీ వలన అనేక రూపాలలో మహిళలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. పెరిగిన ధరల వలన పౌష్టికాహారం అందక మహిళల్లో, బాలికలలో రక్తహీనత వలన అనేక రకాల ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటూ ఉన్నారని చెప్పారు. ఆధ్వర్యంలో లీగల్ సెల్ ద్వారా అనేకమంది వారి కుటుంబ సమస్యలను పరిష్కరించుకుంటున్నారని అన్నారు. ఈ సందర్భంగా స్థానిక మహిళా సంఘం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఏ నాగేశ్వరి అధ్యక్షురాలిగా, ఓ రోజమ్మ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సునంద, మేరీ, సునీత, జ్ఞానావతి, నాగేంద్రం, దీనమ్మ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు

**• పెదకాకాని ఎస్ హెచ్ ఓ టిపి. నారాయణస్వామి**







పెదకాకాని,మేజర్ న్యూస్ :- విద్యార్థినీ, విద్యార్థులు మత్తు పదార్థాలకు, ర్యాగింగ్ కు దూరంగా ఉండాలని, వాటితో భవిష్యత్తును పాడు చేసుకోవద్దని పెదకాకాని ఎస్ హెచ్ ఓ టిపి నారాయణస్వామి అన్నారు. శని వారం మండల పరిధిలోని తక్కెళ్ళపాడు సిబార్ దంత వైద్య కళాశాలలో 2024 -25 విద్యా సంవత్సరంలో చేరిన విద్యార్థినీ, విద్యార్థులకు స్టూడెంట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ప్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు కష్టపడి చదివితే మంచి డాక్టర్ గా ఎదిగి తల్లిదండ్రులకు, చదివిన కళాశాలకు మంచి గుర్తింపు తెచ్చి, సమాజ సేవలో పాలు పంచుకోవాలన్నారు. అనంతరం నూతన విద్యార్థినీ, విద్యార్థు లచే ప్రదర్శింపబడిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. కార్యక్రమంలో సిబార్ దంత వైద్య కళాశాల డైరెక్టర్ డాక్టర్ టీ.కృష్ణ మోహన్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. రమణారెడ్డి, కళాశాల వైస్ డీన్ డాక్టర్ బొల్లా నగేష్, నోడల్ ఆఫీసర్ డాక్టర్ జేపి సాయి శంకర్, స్టూడెంట్స్ కౌన్సిల్ సలహాదారులు డాక్టర్ బి.విక్రమ్ సింహ,యమ్.నాగ పనింద్ర, డాక్టర్ సింధూజ, అధ్యాపకుల బృందం, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# 12వ వేతన సవరణ కమిటీని తక్షణమే నియమించాలి

**- ఏ పి జి ఈ ఏ గుంటూరు జిల్లా అధ్యక్షులు చాంద్ బాషా డిమాండ్**

**గుంటూరు, మేజర్ న్యూస్**



ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుంటూరు జిల్లా కార్యాలయము లో ఆదివారం జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చాంద్ బాషా మాట్లాడుతూ ప్రభుత్వం 12వ వేతన సవరణ కమిషన్ ను నియమించాలని కోరారు.ఇప్పటికి 11 వ వేతన సవరణ కమిటీ ముగిసి 18 నెలలు అవుతోందని ఇప్పటివరకు ప్రభుత్వం పి ఆర్ సి కమిటీని నియమించక పోవడం శోచనీయమన్నారు..

ఇలాగా ఉద్యోగ, ఉపాధ్యాయ , పెన్షనర్లకు ఐ ఆర్ 28% ను వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాల్సిన పెండింగ్ బకాయిలను తక్షణమే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం రెండు సంవత్సరాల నుండి ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన పెండింగ్ డి ఎ బకాయిలు జిపిఎఫ్ లు , సరెండర్ లీవులు, ఏపీజీఎల్ఐ లోన్ బకాయిలు పదవీ విరమణ చేసిన వారికి ఎన్కాష్మెంట్ ఆఫ్ ఎర్న్ లీవ్స్, బిల్లులు ఫించను దారులకు మెడికల్ రీయంబర్స్మెంట్ బిల్లులు వెంటనే చెల్లించే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమం చూడాల్సిన బాధ్యత కూడా ఉందని చాంద్ బాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లాలో ఉన్న ఏడు తాలూకా యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, మహిళా విభాగం కార్యవర్గ సభ్యులు అందరూ పాల్గొని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమం జిల్లా అధ్యక్షులు చాంద్ బాషా ,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కరిముల్లా షా ఖాదరి, జిల్లా కోశాధికారి పోతురాజు, జిల్లా ఉపాధ్యక్షులు మురళీ కృష్ణ, రహిమాన్, జిల్లా సంయుక్త కార్యదర్శి కోట సాహెబ్, శ్రీనివాసరావు, నగరశాఖ అధ్యక్షులు నాగేశ్వరరావు, కార్యదర్శి సాంబ శివరెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు హేమలత, కార్యదర్శి సుమిత్రా దేవి గ్రామం వార్డు సచివాలయం ఉద్యోగుల సంఘం నాయకులు భరత్ కుమార్ హిదయతుల్లా తదితరులు పాల్గొన్నారు.

# బహుళ అంతస్తుదారులు ర్యాంపులు రోడ్లపైకి నిర్మించవద్దు

## - కమిషనర్ శ్రీనివాసులు హెచ్చరిక



**గుంటూరు, మేజర్ న్యూస్**

నూతనంగా నిర్మాణం చేసే బహుళ అంతస్తు భవనాలు రోడ్ల మీదకు ర్యాంప్ లు, డ్రైన్ల పై నిర్మాణాలు చేయకుండా, డ్రైనేజి లైన్ ని మేజర్ డ్రైన్ లోకి కనెక్ట్ చేయాలని, నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం చేసిన భవనాలకు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ (ఓసి) జారీ చేయబోమని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. ఆదివారం కమిషనర్ గోరంట్ల, రెడ్డిపాలెం ప్రాంతాల్లో ఆక్యుపెన్సి సర్టిఫికెట్ కి దరఖాస్తు చేసుకున్నభవనాలను పరిశీలించి, సెట్ బ్యాక్, రోడ్ ల కొలతలు, ర్యాంప్ లు, డ్రైన్ల పై ఆక్రమణలను తనిఖీ చేసి, తదుపరి అనుమతులకు సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు మాత్రమే నగరంలో బహుళ అంతస్తు భవనాలు నిర్మాణాలు జరగాలని, నిబంధనలు ఉల్లంఘన చేస్తే తగిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రణాళిక అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తున్నామన్నారు. భవనాలు నిర్మాణ దశలోనే వార్డ్ సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు నిరంతరం పరిశీలిస్తూ, నిబంధనల మేరకు నిర్మాణాలు చేపట్టకుంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చి, నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. రోడ్ల మీదకు ర్యాంప్ లు, డ్రైన్ల ఆక్రమణలు లేకుండా చర్యలు తీసుకోవాలని, ఇప్పటికే నిర్మాణం చేసిన వాటిని తొలగించాలని స్పష్టం చేశారు. ప్రధానంగా సెట్ బ్యాక్ పోర్షన్‌లో ఏ విధమైన నిర్మాణాలు చేయకూడదని, జనరేటర్లు కూడా పెట్టడానికి వీలు లేదన్నారు. గ్రీనరీకి ప్లాన్‌లో చూపిన విధంగా ఉండాలన్నారు. వాచ్ మెన్ రూమ్ నగరపాలక సంస్థ నుండి అను మతి పొందిన ప్లాన్ ప్రకారమే ఏర్పాటు చేసుకోవాలన్నారు. అపార్ట్మెంట్ నిర్వా హకులే డ్రైనేజి లైన్‌ను మేజర్ డ్రైన్ వరకు కనెక్ట్ చేసుకోవాలన్నారు. పర్యట నలో అసిస్టెంట్ సిటీ ప్లానర్లు రెహ్మాన్, మల్లికార్జున, టిపిఎస్ లు లక్ష్మణ స్వామి, సత్యనారాయణ, సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)



తీరును స్వయంగా పరిశీలించినారు. ప్రమాదం జరగటానికి గల కారణాలను ఎస్పీ పిడుగురాళ్ల సిఐ ని , గురజాల డిఎస్పి జగదీష్ ని అడిగి తెలుసుకున్నారు. తెలుసుకున్నారు. అనంతరం ఆయన సంఘటన వివరాలను విలేకరులకు వివరించారు. క్షతగాత్రులు కొండగట్టు ఆంజనేయస్వామి దర్శనం చేసుకొని కావలి సమీపంలోని సిరిపురం గ్రామానికి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగినట్లు గురజాల డిఎస్పి జగదీష్ చెప్పారు. మృతదేహాల ను పోస్టుమార్టం నిమిత్తం గురజాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించిన వారిలో పల్నాడు జిల్లా ఎస్పీ తో పాటు గురజాల డిఎస్పి జగదీష్ పిడుగురాళ్ల సీఐ వెంకటరావు ఎస్బి సిఐ బండారు సురేష్ బాబు తదితరులు ఉన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవల కోసం ఆసుపత్రికి తరలించారు. మృతుల కుటుంబాలకు పోలీసులు సమాచారం చేరవేశారు. సంఘటన వివరాలు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు..

## రావిపాడులో అమలోద్భవి మాత ఉత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

చేశాను. మీకు కూడా ఇక్కడ ఒక డైనమిక్ ఎంపీగా లావు కృష్ణదేవరాయలు గారు అందుబాటులో ఉన్నారు. ఆయనకు రాజకీయాల్లో మంచి అనుభవం ఉంది. సైలెంట్ గా, పద్ధతి ప్రకారం ఆయన పనిని ఆయన చేసుకుంటూ ఉంటారు. ఇప్పుడిప్పుడే ఢిల్లీలోనూ మంచి గుర్తింపు వస్తుంది. బుర్రిపాలెం, రావిపాడు, పల్నాడుతో పాటు యావత్ ఉమ్మడి గుంటూరు జిల్లా గర్వంగా తలెత్తుకునేలా నా ప్రవర్తన, నా నడవడిక గాని ఉంటాయని సగర్వంగా తెలియజేస్తున్నాను.

ఎప్పుడూ ఈ రాష్ట్రానికి మేలు చేయాలని ఆలోచించే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , తోటి ప్రజాప్రతినిధుల మద్దతుతో మీకు ఏమేమి కావాలో అన్ని చేయగలనని నమ్ముతున్నాను.

మీ అందరిని కలుసుకునే అవకాశం కల్పించినందుకుఅందరికీ నా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ కార్పొరేషన్ చైర్మన్ గోనుగుండ్ల కోటేశ్వరరావు, పారిష్ సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఇంట్లో ఓ పారిశ్రామికవేత్తను తయారు చేయటమే ప్రభుత్వ లక్ష్యం

గుంటూరు, మేజర్ న్యూస్ ప్రతీ ఇంట్లో ఓ పారిశ్రామికవేత్తను తీర్చిదిద్దే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి సంస్థ చైర్మన్ తమ్మిరెడ్డి శివ శంకర్ అన్నారు. ఆదివారం విజయవాడ ఐలాపురం హోటల్ నందు ఔత్సాహిక యువతను పారిశ్రామిక వేత్తలుగా తీర్చి దిద్దెందుకు చిరంజీవి యువత ఆధ్వర్యంలో ఎంఎస్ఎంఈ ల పై సమగ్ర అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా శివశంకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం పారిశ్రామిక రంగానికి అత్యధిక ప్రాధాన్యత నిస్తుందన్నారు. గత వైసీపీ పాలనలో అన్ని రంగాలు పూర్తిగా నిర్వీర్యమై వ్యవస్థలన్ని గాడి తప్పాయని విమర్శించారు. ఈ క్రమంలో సీ ఎం, డిప్యూటీ సీఎంలు దూర దృష్టితో ఆలోచించి నూతన పారిశ్రామిక విధానానికి శ్రీకారం చుట్టారన్నారు. నూతన పారిశ్రామిక విధానంలో ప్రభుత్వం పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు అనుకూలమైన వాతావరణం సృష్టించడం తో పాటు పారిశ్రామి కవేత్తలకు ఆర్థిక భద్రత, అన్ని రకాల ప్రోత్సాహకాలు అందిస్తోందన్నారు .ఎంఎస్ఎంఈలు ఉద్యం పోర్టల్ ద్వారా తమ వివరాలు నమోదు చేసుకొని ఎంఎస్ఎంఈ అభివృద్ధి కార్పొరేషన్ అందించే ప్రోత్సాహకాలకు అర్హత సాధించాలని సూచించారు. యువత ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయిలో ఎదగాల్లన్నదే ప్రభుత్వ ఆలోచనన్నారు. నూతన పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలనుకునే వారికి ప్రభుత్వం అన్ని రకాలుగా చేయూత నందిస్తుందన్నారు. ఎంఎస్ ఎంఈ కేవలం ఉన్నత వర్గాల వారికే పరిమితమన్న అపోహలు వీడాలన్నారు. క్రింది స్థాయి వ్యక్తులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకే ఎంఎస్ఎంఈ ఏర్పాటు చేయబడిందన్నారు. నూతనంగా స్టార్టప్ కంపెనీలు ఏర్పాటు చేసే నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణా కేంద్రాల ద్వారా శిక్షణనిచ్చి వారిలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసి వారికి అన్ని విధాలుగా ఆర్థిక చేయూత అందిస్తామన్నారు.

యువత వినూత్న ఆలోచనలతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఖాజానాను దివాళా తీయించిన గత పాలకుల దాష్టికానికి రాష్ట్రం ఇరవై ఏళ్ళు వెనక బడిపోయిందని వాపోయారు. రాష్ట్రం లోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ సీ ఎం, డిప్యూటీ సీ ఎం దార్శనీకతతో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత చిరంజీవి యువత జాతీయ ఉపాధ్యక్షులు ఎల్. శ్యామ్ ప్రసాద్, సోడిశెట్టి కృష్ణ ప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈ. సుగుణ బాబు, కే. రాకేష్ నాథ్, పి. శ్రీధర్, దళిత బహుజన ఫ్రంట్ జాతీయ ప్రధాన కార్యదర్శి మేళం భాగ్యరావు, పెద్ద ఎత్తున ఔత్సాహిక యువత పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లాకు రెండు కేంద్రీయ విద్యాలయాలు

**ఆమోదం తెలిపిన కేంద్రం**

**మాచర్ల, నరసరావుపేట నియోజకవర్గం కేటాయింపు**

**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

జిల్లాకు రెండు కేంద్రీయ విద్యాలయాలు రానున్నాయి. ఈ మేరకు శుక్రవారం కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. మాచర్ల నియోజకవర్గంలో తాళ్లపల్లి, నరసరావుపేట నియోజకవర్గంలో రొంపిచర్లలో నిర్మించనున్నారు. మూడేళ్ల క్రితం కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు అడుగులు పడ్డాయి. అప్పట్లోనే కేంద్ర ఉన్నతాధికారులు వచ్చి స్థలం పరిశీలించారు. స్థలంలో మట్టిపోసి చదును చేయాలని సూచించి వెళ్లిపోయారు. మరో అడుగుపడలేదు. కేంద్ర క్యాబినెట్‌లో ఏపీకి ఎనిమిది కేంద్రీయ విద్యాలయాలు మంజూరు చేస్తున్నట్లు ఆమోదం తెలపడంతో అందులో రెండు మన జిల్లాలో ఉండడం విశేషం. మాచర్లలో తాళ్లపల్లిలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు, రొంపిచర్లలో కేంద్రీయ విద్యాలయానికి ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు 2019–24 మధ్య ఎంపీగా ఉన్న సమయంలో కృషి చేశారు. తాళ్లపల్లిలో 12 ఎకరాలను రెవెన్యూ అధికారులు మంజూరు చేశారు. మట్టి పరీక్షలు చేశారు. భూమి పూజా కూడా చేయాలనుకున్నారు. తర్వాత ఎన్నికలు రావడంతో ప్రక్రియ ఆగిపోయింది. రొంపిచర్లలో 5ఎకరాలు కేటాయించారు. ఇక్కడ కూడా మట్టి పరీక్షలు పూర్తి చేశారు. జిల్లాలో ఇప్పటివరకూ సత్తెనపల్లి, చిలకలూరిపేటల్లో మాత్రమే కేంద్రీయ విద్యాలయాలున్నాయి. మాచర్ల వంటి వెనుకబడిన ప్రాంతానికి కేంద్రీయ విద్యాలయం మంజూరుకావడంతో విద్య పరంగా బాగా అభివృద్ధి చెందే అవకాశం ఉంది. 2025–26 విద్యా సంవత్సరం నుంచి ఈ రెండుచోట్ల ప్రవేశాలు జరగనున్నాయి. భవనాల నిర్మాణం పూర్తయ్యేలోపు అద్దె భవనాల్లో కేంద్రీయ విద్యాలయాలను కొనసాగించనున్నారు.

# ఏసుక్రీస్తు చూపిన బాటలో నడవాలి

### - క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు, మేజర్ న్యూస్

ఏసుక్రీస్తు చూపిన బాటలో మనమంతా నడవాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఆదివారం కంకరగుంట, అడవి తక్కెళ్ళ పాడు టిడ్కో గృహ సముదాయంలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా హాజరయ్యి, క్రైస్తవ సోదర, సోదరీమణులను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూకులమతాలకు అతీతంగా ఘనంగా చేసుకు నే పండుగ క్రిస్మస్ అని, ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని చేసుకునే అతి పెద్ద పండుగ అని తెలిపారు.

ప్రపంచమంతా చేసుకునే ఏకైక పండుగ క్రిస్మస్ అన్నారు.

ఏసుక్రీస్తు చూపిన బాటలో మనమంతా నడవాలని సర్వమానవాళి సుఖసంతోషాలతో ఉండాలని ఆ దేవదేవుని ప్రార్థిస్తున్నామని తెలిపారు.

ఇతరుల పట్ల ప్రేమ, దయ, కరుణ చూపాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో బ్రదర్ ప్రణీత్, సిస్టర్ బ్యూలా మరియు స్థానిక డివిజన్ నేతలు పాల్గొన్నారు.



# "షుగర్, బీపీ బాధితులు చర్మవ్యాధులను నిర్లక్ష్యం చేయకూడదు"

-డాక్టర్ డి. అమర్, చర్మవ్యాధుల వైద్య నిపుణులు




గుంటూరు, మేజర్ న్యూస్ : దీర్ఘకాల మధుమేహం ,అధిక రక్తపోటు బాధితులలో రోగ నిరోధక శక్తి తక్కువగా ఉండటం వల్ల అనేక సూక్ష్మజీవ చర్మవ్యాధులు ఎక్కువగా వస్తాయని చర్మవ్యాధుల వైద్య నిపుణులు డాక్టర్ డి. అమర్ అన్నారు. ఆదివారం ఉదయం స్థానిక బ్రాడీపేటలోని ఎస్. హెచ్. ఓ. భవనంలో సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్తంగా నిర్వహించిన చర్మవ్యాధుల శాస్త్రీయ అవగాహన సభ,ఉచిత వైద్య శిబిరంలో డాక్టర్ డి. అమర్ పాల్గొని ప్రసంగించారు .సభకు ఎస్ .హెచ్. ఓ అధ్యక్షులు డాక్టర్ టి. సేవకుమార్ అధ్యక్షత వహించారు .డాక్టర్ అమర్ ప్రసంగాన్ని కొనసాగిస్తూ మధుమేహ బాధితులు స్వేచ్ఛగా అన్ని రకాల ఆహారాలు తీసుకోకపోవడం ,వివిధ రకాల మధుమేహ, రక్త పోటు మందులు వాడటం ,వివిధ రకాల క్రిములువాడడం,వయసు కారణంగా రోగ నిరోధక శక్తి తగ్గిపోవడం జరుగుతుందని,అలాంటి వారిలో పరాన్న జీవ, బ్యాక్టీరియా ,వైరల్, ఫంగస్ వ్యాధులు ఎక్కువగా వస్తాయన్నారు. తామర, క్యాండిడియాసిస్, గోళ్ళ వ్యాధులు ,అంటే గోళ్ళు పుచ్చిపోవటం ,చర్మం పొడి పారిపోవటం, అల్సర్స్ రావడం, నీటి గుల్లలు ,పులిపిర్లు (వార్ట్స్) సోరియాసిస్ ,పింపుల్స్ ఎక్కువగా వస్తాయన్నారు. ముఖ్యంగా మధుమేహ బాధితుల మెడ వెనుక భాగంలో నల్లగా మారటం జరుగుతుందన్నారు .దీన్నే వైద్యశాస్త్ర పరిభాషలో ఏకాంతోసిస్ నైగ్రికన్స్ అంటారన్నారు. ఇంకా బొల్లి మచ్చలు, లైకెన్ ప్లానస్, టీనియా వర్సికోలర్( సోబి) వంటి సమస్యలు ఎక్కువగా వస్తాయన్నారు .స్వతహాగా ఇవి ప్రాణాంతకం కాకపోయినా జీవన ప్రమాణాలపై అత్యంత ప్రభావం చూపుతాయన్నారు. కొందరిలో సెకండరీ బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ల కారణమై ప్రాణాంతకం అవుతాయన్నారు. కొన్ని రకాల చర్మ వ్యాధులకు ఎక్కువ కాలం మందులు వాడాల్సి ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు చర్మం పరిరక్షణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, చర్మం లో ఏదైనా అసాధారణ మార్పులు కనిపిస్తే వెంటనే వైద్యుని సంప్రదించాలన్నారు. సభాధ్యక్షులు సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ టి .సేవకుమార్ మాట్లాడుతూ ప్రజల్లో ఆరోగ్య పరిరక్షణపై శాస్త్రీయ అవగాహన కల్పించడం, తద్వారా వ్యాధులను నిరోధించి ఆరోగ్య, ఆర్థిక నష్టాలను అరికట్టాలన్నదే మా సంస్థల లక్ష్యమన్నారు. ఆ లక్ష్యంతోనే ప్రతి నెల రెండవ ఆదివారం ఒక స్పెషలిస్టుతో శాస్త్రీ య అవగాహన సభ, ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు .సభలో పాల్గొన్న మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మెడికల్ క్యాంప్స్ చైర్మన్ టి. ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ సమాజాభివృద్ధికి ప్రజల ఆరోగ్యం ముఖ్యమన్నారు .అదే ఈ శిబిరాల లక్ష్యమన్నారు. సభానంతరం డాక్టర్ డి.అమర్ చర్మవ్యాధుల బాధితులను పరీక్షించి వైద్య సలహాలు అందజేశారు. కార్యక్రమంలో దంత వైద్య నిపుణులు డాక్టర్ సిహెచ్ చైతన్య, ఎస్ హెచ్ ఓ మేనేజర్ పి. నిర్మల రాణి ,మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు ఎన్.సాంబశివరావు,జి. లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద స్థలాన్ని పరిశీలించిన పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు



పిడుగురాళ్ళ రురల్, మేజర్ న్యూస్ : పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మండలం బ్రాహ్మణపల్లి సమీపం లోని గీతిక స్కూల్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాద సంఘటనా స్థలాన్ని పరిశీలించిన పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు. సంఘట నకు సంబంధించి వివరాలను డి.ఎస్.పి నీ అడిగి తెలుసుకున్న ఎస్పీ కంచి శ్రీనివాసరావు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కొండగట్టు నుంచి నెల్లూరు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని. ఈ ప్రమాదంలో నలుగురు అక్కడికక్కడే మృతి చెందారని మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారని వారికి మెరుగైన చికిత్స అందిస్తున్నామన్నారు. డ్రైవర్ నిద్ర మత్తు ఈ ప్రమాదానికి కారణమని తెలుస్తుందని వేకువజామున ప్రయాణం చేసే వాహనదారులు తగు జాగ్రత్తగా ఉండాలని రోడ్డు ప్రమాదాలు జరగకుండా సిబ్బందికి పలు సూచనలు కూడా చేసామని ఈ సందర్భంగా ఎస్పీ తెలియజేశారు. సంఘటన పరిశీలించిన వారిలో డీఎస్పీ జగదీష్ పిడుగురాళ్ల బ్రేక్ ఇన్స్పెక్టర్ రాంబాబు పిడుగురాళ్ల సిఐ వెంకట్రావు సిబ్బంది పాల్గొన్నారు.



# ఏపీలో రేపు, ఎల్లుండి పింఛన్ల తనిఖీ

వినుకొండ, మేజర్ న్యూస్ : పైలట్ ప్రాజెక్ట్‌గా రాష్ట్ర వ్యాప్తంగా పింఛన్ల తనిఖీలుఏపీలో రాష్ట్రవ్యాప్తంగా పింఛన్ల తనిఖీని చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. గత ప్రభుత్వం హయాంలో దివ్యాంగులు, ఇతర కేటగిరీల్లో అనర్హులు లబ్ధి పొందుతున్నారని ఫిర్యాదులు రావడంతో చర్యలకు సిద్ధమైంది. తొలి విడతలో ఒక్కో గ్రామ, వార్డు సచివాలయ పరిధిలోని లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి రేపు,ఎల్లుండి అధికారులు వివరాలు సేకరించనున్నారు. ఇందుకోసం పక్క మండలానికి చెందిన సిబ్బందిని నియమించనుండి ఒక్కో బృందం 40 మంది పింఛన్లను పరిశీలిస్తుంది.

# నిత్య అన్నదాన పథకానికి విరాళం



పెదకాకాని, మేజర్ న్యూస్ :- బాపట్ల వాస్తవ్యులు పేట యువరాజ్ ధర్మపత్ని ఐశ్వర్య దంపతులు ఆదివారం దేవస్థాన నిత్య అన్నదాన పథకానికి రూ.90 వేలు విరాళం అందించినట్లు ఆలయ ఉప కమిషనర్ కె బి. శ్రీనివాసరావు తెలిపారు. అనంతరం దాతలకు ప్రత్యేక దర్శనం చేయించి స్వామి వారి శేష వస్త్రాలతో సత్కరించి, చిత్రపటం,ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గుంతల్లేని రోడ్లు, అంతరాయం లేని బస్సు సేవలు : చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు



వినుకొండ, మేజర్ న్యూస్ : వినుకొండ డిపోలో ఆర్టీసీ బస్సులు ప్రారంభించిన చీఫ్ విప్ జీవీ, ఎంపీ లావు రాష్ట్రంలో గుంతల్లేని రోడ్లు, ప్రజలకు అంతరాయం లేని ఆర్టీసీ సేవలు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. రూ. 10.5 లక్షల కోట్లు అప్పులు చేసిన వైకాపా 5ఏళ్ల పాలనలో గుంతలు కూడా పూడ్చలేదని, డొక్కు బస్సులతో ప్రజల్ని తిప్పలు పెట్టారని ఎద్దేవా చేశారు. ఆదివారం వినుకొండ డిపోలో 3 కొత్త బస్సులను ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ పార్టీ నేత, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ప్రారంభించారు. వినుకొండ నుంచి విజయవాడకు ఈ 3



ఎక్స్‌ప్రెస్ బస్సులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ 5 నెలల్లో వినుకొండ డిపో నుంచే 20పైగా బస్సులు ప్రారంభించామని, రాష్ట్రవ్యాప్తంగా 300కిపైగా కొత్త సర్వీసులు నడుస్తున్నాయన్నారు. రూ.18 కోట్లతో కొత్త బస్టాండ్ కట్టాలని సీఎం చంద్రబాబు, మంత్రి రాం ప్రసాద్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లామన్నారు. జగన్ పాలనలో రోడ్లు, బస్సుల్ని పట్టించుకోక పోవడంతో పాటు ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులను ప్రభుత్వంలో విలీనం పేరిట మోసం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే రాష్ట్రవ్యాప్తంగా గుంతలు పూడ్చటానికి రూ.900కోట్లకుపైగా కేటాయించి నిధులు విడుదల చేశారని, పనులన్నీ వేగంగా సాగుతున్నాయన్నారు. సంక్రాంతి నాటికి రోడ్లపై ఎక్కడ గుంతలు కనిపించవన్నారు జీవీ . విద్యార్థులు కళాశాలలు, పాఠశాలలకు వెళ్లేందుకు ఇబ్బందులు లేకుండా బస్సు సర్వీసులు నడపాలని డిపో మేనేజర్‌కు సూచించారు. లాభసాటి మార్గాలతో పాటు ప్రజల సౌకర్యార్థం నష్టం వాటిల్లినా పల్లెటూర్లకు సర్వీసులు నడపాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో మరికొన్ని కొత్త బస్సుల వినుకొండ డిపోకు తీసుకొస్తామని, ఇంద్ర బస్సులూ ఏర్పాటు చేస్తామన్నారు. సీఎం చంద్రబాబు, ఎన్డీఏ ప్రభుత్వానికి ప్రజలంతా కొండంత అండగా ఉండి తమను ముందుకు నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, డిపో మేనేజర్ నాగేశ్వరావు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్ని మతాలకు గౌరవించే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం చీఫ్ విప్ జీవీ



వినుకొండ, మేజర్ న్యూస్: అంకమ్మ తల్లి ఆలయ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న జీవీ, మక్కెనరాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అన్నిమతాలకు గౌరవం లభిస్తోందన్నారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. రాష్ట్రంలో గడిచిన అయిదేళ్ల వైకాపా హయంలో ఆలయాలపై దాడులు చేసినా పట్టించుకోలేదని, ఫలితంగానే ఆ అసమర్థ, దోపిడీ ప్రభుత్వాన్ని ప్రజలు ఇంటికి పంపించారన్నారు. కూటమి పాలనలో ప్రభుత్వ ఆస్తులతో పాటు దేవదాయ, వక్ఫ్, క్రైస్తవ మిషనరీ, మైనార్టీ ఆస్తులను కాపాడే బాధ్యత ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకున్నారన్నారు. వినుకొండ హనుమాన్‌నగర్ కొండ వద్ద అంకమ్మతల్లి ఆలయంలో విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమం ఆదివారం వైభవంగా జరిగింది. ఆ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మంత్రోచ్ఛరణ నడుమ ఆలయంలో అమ్మవారితో పాటు పోతురాజు విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఆలయంలో విగ్రహాల వద్ద జీవీ ఆంజనేయులు ప్రత్యేక పూజలు చేశారు. తర్వాత మాట్లాడిన చీఫ్ విప్ జీవీ రామలింగేశ్వరస్వామి కొండ పక్కనే అంకమ్మతల్లి దేవాలయ చక్కగా నిర్మించారని, భక్తుల రాకపోకల కోసం మున్సిపాలిటీ ద్వారా సిమెంట్‌రోడ్ వేయిస్తామన్నారు. అమ్మవారు కరుణించి అందరికీ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు ఇవ్వాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. హిందూ, ముస్లిం, క్రిస్టియన్, హైందవ, సనాతన ధర్మాన్ని కాపాడే బాధ్యత తమపై ఉందన్న వైకాపా హయాంలో పూర్తివిరుద్ధంగా వ్యవహరించారన్నారు. చివరకు ఆలయాల్లో రథాలు తగులబెట్టినా నిందితులపై చర్యలే తీసుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వంలో ఆలయాల పరిరక్షణ, అభివృద్ధి బాధ్యతగా తీసుకున్నామని, వక్ఫ్, క్రిస్టియన్ మిషనరీల ఆస్తులు ఆక్రమిస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. జగన్ పాలనలో దేవదాయ భూములు వేల ఎకరాలు ఆక్రమించారన్నారు. దేవుడి ఆస్తులను అలా లీజులు, వేలాల పేరిట స్వాహా చేసిన పాపాలకే దోపిడీ దారులను ప్రజలందరూ ఇంటికి సాగనంపారన్నారు చీఫ్‌విప్ జీవీ. రామలింగేశ్వరస్వామి కొండ పక్కనే అంకమ్మ తల్లి దేవాలయాన్ని చాలా చక్కగా నిర్మించారని, భక్తుల రాకపోకల కోసం ఆలయానికి మున్సిపాలిటీ ద్వారా సిమెంట్ రహదారి వేయిస్తామని జీవీ ఆంజనేయులు తెలిపారు.

## ఎమ్మార్పీస్, ఎంఎస్ నియోజకవర్గ కమిటీలు

# త్వరగా పూర్తి చేయాలి



మాచర్ల ప్రతినిధి, మేజర్ న్యూస్: మహాజన నేత మంద కృష్ణ మాదిగ ఆదేశాలు మేరకు ఈ రోజు మాచర్ల నియోజకవర్గ మాచర్ల లో MRPS, MSP ముఖ్య నాయకులు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో గ్రామ మండల, నియోజకవర్గ కమిటీలు త్వరగా పూర్తి చేయాలని అలాగే మాచర్ల నియోజకవర్గ పరిధిలోని మాచర్ల రూరల్ మండలం తల్లాపల్లి గ్రామ సచివాలయ ఉద్యోగులు, పంచాయితీ కార్యదర్శి మరియు విలేజ్ సాయుర్వేర్ ఇద్దరు వర్గానికి చెందిన వారు,వారి వ్యక్తి గత గొడవలు మాదిగలను అవమాన పరిచే విధంగా మాట్లాడినా వీడియో సోషల్ మీడియా లో వచ్చినవిషయం అందరికి తెలిసందే, ప్రభుత్వ అధికారులే అట్రాసిటీ కి పాల్పడుతుంటే సామాన్య ప్రజలు ఇంకా ఏవిధంగా స్పందిస్తారు అనేది ఆలోచించల్సిన విషయం, ఇంకా ఇప్పటికి కొన్ని గ్రామాలలో కుల వివక్షత అనేది జరుగుతుంది అనటానికి ఇదే నిదర్శనం, కనుక వీరి పైన చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని, అలాగే మాచర్ల నియోజకవర్గ పరిధిలోని రెంటచింతల మండలం లోని జెట్టిపాళెం గ్రామ పంచాయతీ పరిధిలోని పరాశక్తి సిమెంట్ ఫ్యాక్టరీ మల్లికార్జునరావు మరియు ధర్మారెడ్డి లు కూడా మాదిగల పై గత వైసిపి నాయకుల అండ దండలతో నాయకుల పై అక్రమముగా కేసు నమోదు చేయించి, మీరు క్షమాపణ కోరుచునట్లు లెటర్ ద్వారా రాయమని బెదిరించి అవమానించారని అప్పుడు పిర్యాదు చేసిన్నప్పటికి పోలీస్ వారు ఎటువంటి చర్య తీసుకోలేదని, అదే విషయమై కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక పిర్యాదు చేస్తే ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని,ఇప్పటికైనా సదరు వ్యక్తుల పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు పిలుపు నివ్వ వల్సి వస్తుంది అని తీలియజేస్తు నిర్ణయం తీసుకోవడం జరిగింది, ఈ సమావేశంలో పల్నాడు జిల్లా ఉపాధ్యక్షుడు, మాచర్ల నియోజకవర్గ ఇంచార్జ్ గడ్డిపర్తి శ్రీనివాసరావు మాదిగ, పల్నాడు జిల్లా ఉపాధ్యక్షుడు కందుకూరి రమేష్ మాదిగ మాచర్ల నియోజకవర్గ అధ్యక్షుడు గెరా చిన్న మల్లయ్య మాదిగ ,సీనియర్ నాయకుడు మాచర్ల రూబెన్ మాదిగ, కరంపూడి మండల అధ్యక్షుడు తాళ్లూరి జీవరత్నం మాదిగ, వెల్దుర్తు మండల అధ్యక్షుడు తాళ్లూరి యాకోబు మాదిగ, నాగార్జునసాగర్ రైట్ బ్యాంక సీనియర్ నాయకులు ఉరే మార్క్ మాదిగ,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు చదువుకుంటూనే దేశం అభివృద్ధి చెందుతుంది

## కార్పొరేటర్ చంద్రగిరి కరుణ కుమారి




గుంటూరు, మేజర్ న్యూస్: గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని 25 వ వార్డు పరిధిలో ఉన్న సుబ్బారెడ్డి నగర్ నందు మున్సిపల్ కార్పొరేషన్ ప్రాథమిక పాఠశాల వారి ఆధ్వర్యంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో పిల్లల బంగారు భవిష్యత్తు కోసం,, బడివైపు ఒక అడుగు అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ ముఖ్యఅతిథిగా పాల్గొని తల్లిదండ్రులను పాఠశాల విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి 25వ వార్డు కార్పొరేటర్ చంద్రగిరి కరుణ కుమారి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని ప్రతి ఒక్కరు చదువుకుంటే దేశ అభివృద్ధికి మూల కారకులుగా నిలుస్తారని అన్నారు. విద్యుత్ అనే సమాజం గౌరవ మర్యాదలు లభిస్తాయని విద్య జ్ఞానాన్ని పెంచుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మొబైల్ అసోసియేషన్ ఆత్మీయ సమావేశం



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్:** పిడుగురాళ్ల పట్టణంలో మొబైల్ అసోసియేషన్ ఆత్మీయ సమావేశం, మొబైల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు మొబైల్ రిపేర్ టెక్నీషియన్స్, ఓనర్స్ సభ్యులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చాంద్ భాషా, పాండురంగ ప్రసాద్ మాట్లడుతూ అసోసియేషన్ సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామి ఇచ్చారు. మొబైల్ టెక్నీషియన్స్‌కు ఎస్ బీ ఐ ఇన్స్యూరెన్స్ పాలసీలను చేపించి వారికి అందించడం జరిగింది. అంతేకాకుండా మొబైల్ షాపుల ఓనర్స్, రిపేర్ టెక్నీషియన్స్ అందరు కూడా అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో టెక్నీషియన్స్ అధ్యక్షులు చాంద్ భాషా, వైస్ ప్రెసిడెంటు రాఘవ ప్రసాద్, సెక్రెటరీ మునాఫ్, జాయింట్ సెక్రటరీ రహీమ్, ట్రెజరీ బీ సురేష్ , ఓనర్స్ అధ్యక్షులు పాండురంగ ప్రసాద్, ముఖ్య అతిదులుగా మాచర్ల ప్రెసిడెంటు యం.నాగేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ ఫారుక్, అలాగె దాచేపల్లి ప్రెసిడెంటు జి.సాయి, వైస్ ప్రెసిడెంట్ ఎస్ కే రోఫ్, కారంపూడి మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వాసవి సేవా సమితి

# సమాఖ్య అధ్యక్షునిగా గరిణె పుల్లారావు



దాచేపల్లి, మేజర్ న్యూస్:- పల్నాడు జిల్లా వాసవి సేవా సమితి సమాఖ్య అధ్యక్షునిగా దాచేపల్లికి చెందిన గరిణె పుల్లారావు నియమితులైనారు. ఈ మేరకు ఆదివారం నరసరావుపేటలో జరిగిన సమావేశం నందు నరసరావుపేట ఆర్యవైశ్య ప్రముఖులు మిట్టపల్లి రమేష్ గారి చేతుల మీదగా వ్యవస్థాపకులు చీతిరాల గురు పెద్దన్న నియామక పత్రం అందచేశారు. గురు పెద్దన్న గారు మాట్లాడుతూ సమాఖ్య అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. నూతన అధ్యక్షులు గరిణె పుల్లారావు మాట్లాడుతూ చీతిరాల గురు పెద్దన్న పెద్దల సహకారంతో జిల్లా కమిటీని నియమించుకొని సమాఖ్య అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో తాడువాయి రామకృష్ణ , కట్టమూరి అప్పారావు,అయినవోలు కోటేశ్వరరావు,పిడుగురాళ్ల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ కనిగిరి విశ్వనాథం,కామిశెట్టి గురుమూర్తి, బొడ్డు ముక్కంటి,మండ్లె%శీ% రామారావు, కాకుమాను నరసింహారావు(తాతయ్య),పోలా శ్రీనివాసరావు తదితర వైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

# ఘనంగా నిర్మల మాత 33వ వార్షిక మహోత్సవ వేడుకలు

మంగళగిరి మేజర్ న్యూస్ : మంగళగిరి పార్క్ రోడ్ లోని నిర్మల మాత ఆలయ 33 వ వార్షిక మహోత్సవ వేడుకలు ఆదివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఆలయ ఫాదర్ ఏరువా బాల ఆధ్వర్యంలో జరిగిన వేడుకలో 23 మంది ఫాదర్లు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మేరీ మాత తేరు ఉత్సవం పార్క్ రోడ్డు పుర వీధుల్లో ఘనంగా నిర్వహించారు. చిన్నారుల నృత్య ప్రదర్శన వీక్షకులను ఆకట్టు కుంది. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో సంఘస్తులు పాల్గొన్నారు.



## విద్యుత్ సర్దుబాటు చార్జీలు, ట్రూ అప్ చార్జీలను వ్యతిరేకించండి: సీపీఎం

**గుంటూరు, మేజర్ న్యూస్ :**
విద్యుత్ ఇందన సర్దుబాటు చార్జీలు, ట్రూ అప్ చార్జీల పేరుతో ప్రజలపై విద్యుత్ భారాలు మోపడాన్ని ప్రజలందరూ ఐక్యంగా వ్యతిరేకించాలని సిపిఎం నగర కార్యదర్శివర్గ సభ్యులు బి.ముత్యాలరావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం సాయంత్రం గుంటూరు 41వ డివిజన్ పుచ్చలపల్లి సుందరయ్య నగర్ లో ప్రజలు విద్యుత్ బిల్లులతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ముత్యాలరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం ట్రూ అప్ చార్జీలు, ఇంధన సర్దుబాటు చార్జీల పేరుతో విద్యుత్ భారాలు మోపిందని, దీనికి వ్యతిరేకంగా ప్రజలందరూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని అధికారానికి దూరంగా ఉంచారని, అదే విధానాలను తెలుగుదేశం కూటమి ప్రభుత్వం కూడా అమలు చేస్తుందన్నారు. ప్రజలపై ఇంధన సర్దుబాటు చార్జీల పేరుతో ఈ (నవంబర్) నెలలో 6 వేల 72 కోట్ల రూపాయలు భారాలు మోపిందని, రాబోయే జనవరి నెలలో మళ్లీ 9 వేల 414 కోట్ల రూపాయలు భారాలు మోపేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిపక్ష నాయకుడిగా తెలుగుదేశం కూటమి అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచబోము అని ప్రచారం చేశారని, అధికారంలోకి వచ్చిన తర్వాత భారాలు మోపుతుందని విమర్శించారు. గత ప్రభుత్వం ప్రధాని మోడీ మిత్రుడు అదానీతో స్మార్ట్ మీటర్ల ఒప్పందం చేసుకుందని, ఈ స్మార్ట్ మీటర్లను బిగించినందుకు 10 వేల నుండి 15 వేల రూపాయలు ప్రజల నుండి వసూలు చేస్తారని అన్నారు. ఈ స్మార్ట్ మీటర్లకు ముందుగానే రీఛార్జ్ చేసుకోవాలని, రీఛార్జ్ అయిపోతే విద్యుత్ సరఫరా నిలిపివేస్తారని, అలాగే రాత్రి వేళల్లో వినియోగించే విద్యుత్తుకు అధిక ఛార్జ్ వసూలు చేస్తారని అన్నారు. గత ప్రభుత్వంలో స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని, బిగిస్తే పగలగొట్టాలని పిలుపునిచ్చిన మంత్రి నారా లోకేష్ ఇప్పుడు స్మార్ట్ మీటర్లు బిగించడానికి వేగవంతం చేశారని, స్మార్ట్ మీటర్ల ఒప్పందాన్ని రద్దు చేయాలని కోర్టులో కేసులు కూడా తెలుగుదేశం వేసిందని, ఇప్పుడు ఆ ఒప్పందాలను అమలు చేయడం అంటే వైసిపి అనుసరించిన విధానాలనే తెలుగుదేశం కూటమి కూడా అనుసరిస్తుందని విమర్శించారు. అదానితో సోలార్ విద్యుత్ ఒప్పందం చేసుకుందని, ఈ ఒప్పందం చేసుకున్నందుకు గాను గత ప్రభుత్వంలోని ప్రధానమైన వ్యక్తికి 1,750 కోట్లు లంచం ఇచ్చినట్లు అమెరికా కోర్టుల్లో కేసు నమోదు అయిందని, ఈ 1750 కోట్లు ప్రజల ముక్కు పిండి వసూలు చేస్తారని తెలియజేశారు. అదానితో చేసుకున్న సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా భవిష్యత్తులో జరిగే పోరాటాలలో ప్రజలందరూ పాల్గొని ప్రభుత్వానికి తమ నిరసన తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పుచ్చలపల్లి సుందరయ్య నగర్ శాఖ కార్యదర్శి గోనె లూథర్ పాల్, సిపిఎం నాయకులు ఆది నికల్సన్, సీపాన పద్మనాభుడు, ప్రభుదాస్, గాలిబ్ బీ, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## పురావస్తు, దేవాదాయ, అధికారులతో సమీక్ష నిర్వహించిన: జంగా





పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ : పల్నాడు జిల్లా గామాల పాడు గ్రామంలో నాయకురాలు నాగమ్మ నిర్మించిన శ్రీ చెన్న మల్లిఖార్జున స్వామి వారి దేవాలయం పై పురావస్తు, దేవాదాయ అధికారులతో తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి సమీక్ష నిర్వహించారు..పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం గామాలపాడు గ్రామంలోని 11వ శతాబ్దం లో పల్నాడు తొలి మహిళా మంత్రి నాయకురాలు నాగమ్మ నిర్మించిన శ్రీ చెన్న మల్లిఖార్జున స్వామి దేవాలయం పునః ప్రతిష్ట కొరకు తాళ్లయపాలెం ప్రముఖ శైవ క్షేత్రం పీఠాధిపతులు శివ స్వాముల అధ్వర్యంలో జరగబోవు ప్రతిష్టా కార్యక్ర మానికి కావాల్సిన అనుమతుల కొరకు పురావస్తు మరియు దేవదాయ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి అనంతరం దేవాలయ ప్రాంగణాన్ని పరిశీలించిన శాసనమండలి సభ్యులు టిటిడి పాలక మండలి సభ్యులుజంగా కృష్ణమూర్తి. ఈ కార్యక్రమంలో గామాలపాడు గ్రామ సర్పంచ్ జంగా సురేష్, పల్నాడు జిల్లా దేవాదాయ శాఖ అధికారులు కె.వీరాంజనే యులు, పురావస్తు శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నరసింహనా యుడు, మండల రెవెన్యూ అధికారులు గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ పెద్దలు,తదితరులు, పాల్గొన్నారు

## నేడు, రేపు పింఛన్ల తనిఖీ..!

గుంటూరు, మేజర్ న్యూస్ డిసెంబర్ 9,10 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా పింఛన్ల తనిఖీని చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది.

దివ్యాంగులు, ఇతర కేటగిరీల్లో అనర్హులు లబ్ధి పొందుతున్నారని ఫిర్యాదులు రావడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. పింఛన్లు తీసుకుంటున్న వారిలో అనర్హులు ఉన్నట్లు తెలితే వారిపైచర్యలకు సిద్ధమైంది. తొలి విడతలో ఒక్కో గ్రామ, వార్డు సచివాలయ పరిధిలోని లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి రేపు, ఎల్లుండి అధికారులు వివరాలు సేకరించనున్నారు. ఇందుకోసం పక్క మండలానికి చెందిన సిబ్బందిని నియమించనుంది. ఒక్కో బృందం 40 పింఛన్లను పరిశీలిస్తుంది.

## ఎన్జీఓస్ కాలనీలో ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ

### ఆవిష్కరించిన కేంద్రమంత్రి పెమ్మసాని ఎమ్మెల్యే గళ్ళ మాధవి



గుంటూరు, మేజర్ న్యూస్

గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 28వ డివిజన్ లోని ఎన్జీఓస్ కాలనీలో 18అడుగుల తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహాన్ని ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే గళ్ళా మాధవి,బూర్ల రామాంజనేయులు లు ఆదివారం ఆవిష్కరించారు

ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు, అభిమానులు, నాయకులు కార్యకర్తలు పార్టీలకతీతంగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా పెమ్మసాని చంద్రశేఖర్, గళ్ళా మాధవి, బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ...

మహనీయుడు స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం చాలా సంతోషమని ఇది తమ అదృష్టం గా భావిస్తున్నామని వారు తెలిపారు.

తెలుగుదేశంపార్టీ ని స్థాపించిన 9 నెలలలో నే పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి పేదల కోరం ఎన్నో సంక్షేమ పథకాలు పెట్టిన ఘనత స్వర్గీయ ఎన్టీఆర్ గారికి దక్కుతుంది అని ఈ సందర్భంగా తెలిపారు.

బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండి రాజకీయంగా, ఆర్థికంగా పైకి తీసుకువచ్చిన నాయకులు ఎన్టీఆర్ గారు అని తెలిపారు.

కూడు, గుడ్డ, గూడు అని నినాదం తో రాజకీయాలలోకి వచ్చిన ఎన్టీఆర్ ముఖ్యంగా తెలంగాణా లో పటేల్ పట్వారీ వ్యవస్థ ను రూపుమాపి పేదలకు ఆత్మగౌరవాన్ని ఇచ్చి, తెలంగాణ లో బడుగు బలహీన వర్గాలకు నిజమైన స్వాతంత్ర్యము ఇచ్చిన నాయకులు మహనీయులు స్వర్గీయ ఎన్టీఆర్ అని ఈ సందర్భంగా తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం స్వర్గీయ ఎన్టీఆర్ కి భారతరత్న పురస్కారాన్ని ప్రకటించాలని ప్రతి ఆంధ్రుడు కోరుకుంటున్నారని ఈ వారు సందర్భంగా తెలిపారు.

ఈ కార్యక్రమంలో కసుకుర్తి హనుమంతరావు, మద్దీరాల మ్యాని, వడ్రానం హరిబాబు,గళ్ళ రామచంద్రరావు,నిమ్మల శేషయ్య, రవి, శివ, శివాజీ, కొండలు, శ్రీధర్, వెంగళరావు, సుబ్బారావు, నల్లూరు శ్రీనివాస్, నాని శ్రీనివాస్, మదమంచి శ్రీనివాస్, సాంబశివరావు, మంచారయ్య, దుర్గారావు, బాజీ రావు, వెంకటయ్య , ముత్తినేని రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ వికేంద్రీకరణ

▸▸ గుంటూరు జిల్లా కలెక్టర్ కె నాగలక్ష్మి వెల్లడి



గుంటూరు, మేజర్ న్యూస్ : నేటి నుండి ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ను నేటి నుండి మండల, డివిజనల్ ,మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ " అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల,డివిజనల్, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ అన్నారుఅర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు, డివిజనల్ కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో సమర్పించుకోవచ్చునన్నారు. ప్రజలకి పాలనను మరింత చేరువ చేయడానికి ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, డివిజనల్, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# రూ. 77.29 కోట్ల అభివృద్ధి పనులకు పెమ్మసాని శంకుస్థాపన

▸▸ రహదారులు, సీసీ డ్రైన్ల నిర్మాణాలకు ఏర్పాట్లు

▸▸ "వైసిపి హయాంలో వ్యవస్థలన్నీ కుప్పకూలిపోయాయి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో కూటమి ప్రభుత్వం వచ్చాక ఒక్కొక్కటిగా గాడిన పెడుతూ వస్తున్నాం. అందులో భాగంగానే 46, 47 వ డివిజన్లో రూ. 77.29 కోట్ల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలకు నేడు శంకుస్థాపన చేశాం." అని గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖల కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడారు. 46వ డివిజన్లోని నగరాలు ప్రాంతంలో ఉన్న హాసిని ఇన్ ఫ్రా రహదారికి ఇరువైపులా సీసీ డ్రైల నిర్మాణంతో పాటు రహదారి నిర్మాణం నిమిత్తం రూ. 45.69 లక్షల అంచనా విలువలతో అలాగే 47వ డివిజన్లోని గోరంట్లలో గల కుమ్మరి బజారు ప్రాంతంలో సీసీ డ్రైన్లు, సీసీ రహదారుల నిర్మాణం నిమిత్తం రూ. 1.13 కోట్ల అంచనాలతో నిర్మాణాలకు గాను పెమ్మసాని స్థానిక ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు తో కలిసి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా పెమ్మసాని గారు మాట్లాడుతూ సుమారు 240 పనులకు గాను రూ. 77.29 కోట్లతో గుంటూరు కార్పొరేషన్ పరిధిలో మంజూరు చేయించామని చెప్పారు. అలాగే గుంటూరు శివారు ప్రాంతాల్లో ప్రధాన సమస్య



అయిన తాగునీటి సమస్యను కూడా త్వరలోనే పరిష్కరిస్తామని ఏ ఇతర సమస్యలు ఉన్న టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రాబోయే ఆరు నెలల్లో చేపడతా మని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు, జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, పత్తిపాడు నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ కొర్రపాటి నాగేశ్వరరావు, డిప్యూటీ మేయర్ షేక్ సజీల, స్థానిక కార్పొరేటర్ నూకవరపు బాలాజీ, వేములపల్లి శ్రీరామ్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# చరిత్ర చెప్పుకునేలా నాగమ్మ గుడి నిర్మిస్తాం

**ఆదివారం ప్రాచీన దేవాలయాన్ని సందర్శించిన శివ స్వామి**

**త్వరలో పనులు ప్రారంభం కోసం కమిటీ వేసిన జంగా**

**దాచేపల్లి, మేజర్ న్యూస్**





దాచేపల్లి మండలంగామాలపాడు గ్రామంలో నాయకురాలు నాగమ్మ నిర్మించిన శ్రీ చెన్న మల్లిఖార్జున స్వామి దేవాలయం పై పురావస్తు మరియు దేవాదాయ అధికారులతో ఆదివారం ఎమ్మెల్సీ తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి అధికారులతో సమీక్ష నిర్వహించారు. పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం గామాలపాడు గ్రామంలో 11వ శతాబ్దం లో పల్నాడు తొలి మహిళా మంత్రి నాయకురాలు నాగమ్మ నిర్మించిన శ్రీ చెన్న మల్లిఖార్జున స్వామి దేవాలయం 14 మార్చి 2025 సంవత్సరం పునః ప్రతిష్ట జరుగుతుందని తాళ్లయపాలెం ప్రముఖ శైవ క్షేత్రం పీఠాధిపతులు శ్రీ శ్రీ శివ స్వాముల వారి ఆధ్వర్యంలో జరగబోవు ప్రతిష్టా కార్యక్రమానికి కావాల్సిన అనుమతుల కొరకు పురావస్తు మరియు దేవదాయ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి అనంతరం దేవాలయ ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా శివ స్వామి మాట్లాడుతూ పల్నాడు కీర్తి ప్రతిష్టలను ఆనాడు బ్రహ్మనాయుడు నాగమ్మ ల మధ్య జరిగిన పల్నాటి చరిత్ర కాపాడుకునే విధంగా ఆలయాన్ని నిర్మిస్తామని ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు సహకరించాలని శివ స్వామి కోరారు. జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ గతంలో కక్షలు కార్పణ్యాలకు నిలయంగా



పల్నాడు ఉండేదని ఇప్పుడు అవన్నీ అభివృద్ధి పథంలో పలనాడు ఉంటుందని ఆనాడు బ్రహ్మనాయుడు సహ బంతి భోజనాలు పెట్టి చాపకుడు సిద్ధాంతాన్ని తీసుకువచ్చారని పల్నాడు చరిత్ర రామాయణం మహాభారతం లాగా ఒక మహా కావ్యమని ఆయన అన్నారు. నాగమ్మ నిర్మించిన దేవాలయం పులప్రతిష్ట కార్యక్రమానికి ప్రతి ఒక్కళ్ళు హాజరై ఆ స్వామి ఆశీస్సులు పొందాలని ప్రతి ఒక్కరి సహాయ సహకారాలు ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లిగామాలపాడు గ్రామ సర్పంచ్ శ్రీ జంగా సురేష్, పల్నాడు జిల్లా దేవాదాయ శాఖ అధికారులు కె.వీరాంజనేయులు, పురావస్తు శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నరసింహ నాయుడు మండల సర్వేయర్ శ్రీనివాసరావు, రెవెన్యూ అధికారులు గ్రామ సచివాలయ సిబ్బంది, మాసెట్టి పుల్లారావు, జంగా సైదులు, ఉప్పు కొండలు, కనిగిరి విశ్వనాథం ఊటుకూరు శ్రీనివాసరావు, తవ్వ శ్రీనివాసరావు, చలవాది సాంబయ్య, వాసం అచ్చయ్య, మంచి గురువరావు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.